# అల్లరి

ALLARI



## తేడాలు కనిపెట్టండి



ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

## చెప్పుకోండి

- లక్కబుడ్డి నిండా లక్షల వర హాలు. తినేవారే గానీ, దాచి పెట్టుకొనేవారు లేరు?

  **- దానిమ్మపండు**
- తిత్తిలో ఇద్దరు దొంగలు?

  **- పల్లికాయ**
- చూస్తే చిన్నోడు. ఒంటి నిండా నార బట్టలు?

  **- టెంకాయ**

## శెవ్వు కొరికిండు

**హిందీ కథ**

... ✍ పత్తిపాక మోహన్

ఒకపారి నశీరుద్దీన్ కచేరీలకు ఒకామె.. పెనిమిటిని గొరగొర గుంజుకచ్చి పిర్యాదైంది. ఆమె కుడి శెవుకెల్లి రక్తం గారవట్టింది. ''నా పెనిమిటి నా శెవ్వు కొరికిండు'' అంట జెప్పింది. ''లేదు హుజూర్! ఆమె శెవ్వు ఆమెనే కొరుక్కొని జూటా పిర్యాదు జేత్తుంది'' అంటన్నడు ఆమె మొగడు. ''హుజూర్! ఎవలన్న ఆళ్ల శెయ్యి, కాలును ఆళ్లే కొరుక్కోవచ్చు గనీ.. శెవ్వును ఎట్ల కొరుక్కుంటరు?'' అంట జెప్పింది ఆమె. గీ సంగతేందో జూద్దామని ఆళ్లను ఒక నిమిషం ఆగుమని జెప్పి.. లోపటర్రలకు వోయిండు నశీరుద్దీన్. ఆయినె శెవ్వును ఆయినే కొరుక్కుందామని మాలెస్క కోశిశ్ జేశిండు. రెండుమాట్ల బోర్లబొక్కల వడ్డడు. ముక్కు, నోరు, నొసలు కొట్టుకపోయినయి. మల్ల కచేరీలకు వోయి.. 'ఇగో! ఆమె నొసలుకు, ముక్కుకు ఏమన్న దెబ్బలు ఉన్నయోమో సూడుండ్లి'' అంట అడిగిండు. పెద్ద మనుషులు సూశి.. ''లెవ్వు!'' అని శెప్పిండ్లు. అప్పుడు నశీరుద్దీన్.. ''అయితె ఆమె శెవ్వును ఆమె కొరుక్కోలేదు. ఆమె పెనిమిటే కొరికిండు!'' అంట ఫైస్లా జేశిండు.



## పెద్దల మాట



సరైన నిర్ణయం తీసుకోకపోతే సమస్యలు ఉద్భవిస్తాయి. అప్పుడు నీ నిర్ణయమే.. పెద్ద సమస్య అవుతుంది.

**- జిడ్డు కృష్ణమూర్తి**

## పూరించండి



c_t



h_t

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## టంగ్ ట్విస్టర్

An awful aardvark
and
an aching ape ate
an antelope



## పద్యం - భావం

**కట్టడ దప్పి తాము చెడు కార్యము చేయుచునుండిరేని దో**
**బుట్టిన వారినైన విడిపోవుట కార్యము; దౌర్మదాంధ్యమున్**
**దొట్టిన రావణాసురునితో నెడబాసి విభీషణాఖ్యుడా**
**పట్టున రాము జేరి చిరపట్టము గట్టుకొనండె భాస్కరా!**

**తాత్పర్యం :** చెడు పనులు, చేయకూడని పనులు చేసేవాడు స్వయంగా సోదరుడే అయినప్పటికీ.. వాడిని విడిచిపెట్టడమే మంచిది. అలా చేయడం వల్ల మీకే మంచి జరుగుతుంది. ఈ పద్ధతిని అనుసరించే.. రావణుడి సోదరుడైన విభీషణుడు తన అన్నను విడిచి శ్రీరాముడిని చేరాడు. శాశ్వతమైన లంకానగర ఆధిపత్యాన్ని పొందాడు.